




# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY

PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 12-04-2024 సంపుటి : 06 సంచిక : 211 పేజీలు : 8 వెల : రూ 3-00







## ఇండో-చైనా బోర్డర్ సమస్యను సత్వరమే పరిష్కరించాలి: ప్రధాని మోదీ



న్యూఢిల్లీ: భారత్, చైనా మధ్య ఉన్న సరిహద్దు సమస్యను సత్వరమే పరిష్కరించుకోవాలని, ఎందుకంటే రెండు దేశాల మధ్య ఉన్న ద్వైపాక్షిక సంబంధాలు బలహీనం కాకుండా ఉండాలంటే ఇది తప్పనిసరి అని ప్రధాని మోదీ(ఖఓ ఓనీటతి) అన్నారు. రెండు దేశాల మధ్య చాలా ముఖ్యమైన బంధం ఉందన్నారు. అమెరికాకు చెందిన న్యూస్‌వీక్ మ్యాగ్జిన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాన్ని ప్రస్తావించారు. భారత్ దృష్టిలో చైనాతో సంబంధం చాలా ముఖ్యమైందని, బోర్డర్ వద్ద చాన్నాళ్లుగా ఉన్న పరిస్థితిని పరిష్కరించుకోవాలని, దాని వల్ల ద్వైపాక్షిక సంబంధాలపై ప్రభావం పడరాదు అని ఆయన అన్నారు. పాజిటివ్‌గా ముందుకు వెళ్లడం వల్ల ..బోర్డర్‌వద్దశాంతినితిరిగి స్థాపించవచ్చు అని మోదీ తెలిపారు. ఇండియా, చైనా మధ్య స్థిరమైన, శాంతియుత సంబంధాలు ఈ ప్రాంతానికి, ప్రపంచానికి ముఖ్యమై నవని ఆయన అన్నారు. దౌత్య, మిలిటరీ స్థాయి చర్చల్లో నిర్మాణాత్మ కంగా, పాజిటివ్‌గా ఉంటే బోర్డర్ వద్ద శాంతి నెలకొంటుందన్నారు. లడాక్‌లోని గల్వాన్ వ్యాలీలో 2020లో జరిగిన ఘర్షణ తర్వాత రెండు దేశాల మధ్య సంబంధాలు బలహీనపడ్డ విషయం తెలిసిందే.

## ఘనంగా రంజాన్

హైదరాబాద్, ఏప్రిల్ 11 తెలుగు రాష్ట్రాల్లో నెలవంక కనిపించడంతో గురువారం రంజాన్ పండుగ జరుపుకున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , ప్రతిపక్షనేత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముస్లిం సోదరులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్ ఉల్ ఫితర్ వేడుకలను రాష్ట్రంలోని ముస్లింలందరూ ఆనందంగా జరుపుకొని అల్లా దీవెనలను అందుకోవాలని సీఎం రేవంత్ ఆకాంక్షించారు. నెల రోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లింలు తమ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులందరితో ఇంటిల్లిపాది సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అన్ని సేవలకు మించి మానవ సేవ అత్యున్నతమైనదని చాటి చెప్పే రంజాన్ పండుగ లౌకిక వాదానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ ఉద్భవించిన రంజాన్ మాసంలో ముస్లింలు అనుసరించే కఠోర ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్థనలు, జకాత్, ఫిత్రా పేరుతో పేదలకు చేసే దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు.



గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని, ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందని అన్నారు. ఇందులో భాగంగానే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి వంద రోజుల్లోనే పాత బస్తీలో మెట్రో రైలు లైన్ కు శంకుస్థాపన చేయటంతో పాటు మైనారిటీల సంక్షేమానికి బడ్జెట్ కేటాయింపులను పెంచిందని గుర్తు చేశారు. మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల సొంత భవనాల నిర్మాణానికి స్థలాలను సమకూర్చిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా కలిసిమెలిసి సుఖ సంతోషాలతో జీవించేలా అల్లా అశీర్వాదాలుండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రార్థించారు. పవిత్ర రంజాన్ మాసం చివరి రోజు 'ఈద్ ఉల్ ఫితర్' పర్వదినం సందర్భంగా ముస్లిం సహోదరులకు బీఆర్ఎస్ అధ్యక్షుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. నెల రోజుల పాటు జరిగిన రంజాన్ ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలు, పేదలకు సంతర్పణ కార్యాలు, తెలంగాణ వ్యాప్తంగా గొప్ప ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపాయన్నారు.


## నేడు ఏపీ ఇంటర్ పరీక్షా ఫలితాలు

ఏపీలో ఇంటర్ పరీక్షలు రాసిన విద్యార్థులకు గుడ్ న్యూస్. శుక్రవారం ఉదయం 11 గంటలకు పరీక్షా ఫలితాలు విడుదల చేయనున్నట్లు ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ లో ఇంటర్ పరీక్షలు రాసి వాటి ఫలితాల కోసం ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న విద్యార్థులకు ఏపీ ఇంటర్ బోర్టు గుడ్ న్యూస్ చెప్పింది. ఇంటర్ ప్రథమ సంవత్సరం, ద్వితీయ సంవత్సరానికి సంబంధించిన ఫలితాలను ఒకే రోజు విడుదల చేయను న్నట్లు ప్రకటన విడుదల చేసింది. అయితే గత కొన్ని రోజులుగా ఇంటర్ బోర్డు ఎలాంటి ప్రకటన చేయనప్పటికీ ఏప్రిల్ 12న పరీక్షా ఫలితాలు విడుదల అవుతాయని చక్కర్లు కొట్టాయి. అదే నిజం చేస్తూ తాజాగా ఇంటర్ ఫలితాల తేదీని ప్రకటించడం గమనార్హం. బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆంధ్రప్రదేశ్ (ఃఎఇంఖ) రాష్ట్రంలోని వివిధ కేంద్రాలలో పరీక్షలను నిర్వహించింది. ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షలు రెండూ ఒకేసారి రోజువారీ షిఫ్ట్‌లో ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగాయి. ఈ ఏడాది రెగ్యులర్,



ఒకేషనల్ విద్యార్థులు కలిపి మొత్తం 10,52,673 మంది విద్యార్థులు పరీక్షలకు దరఖాస్తు చేసుకున్నారు. అయితే అందులో సుమారు 9 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. ఇందులో ఒకేషనల్ కోర్సుకు సంబంధించిన విద్యార్థులు కూడా ఉన్నారు. అందరి పరీక్షా ఫలితాలను ఏప్రిల్ 12న శుక్రవారం ఉదయం 11 గంటలకు విడుదల చేయనున్నట్లు గుంటూరు తాడేపల్లిలోని ఇంటర్ బోర్డు అధికారికంగా ప్రకటన విడుదల చేసింది. పరీక్షా ఫలితాలను పొందాలనుకునే విద్యార్థులు తమ రోల్ నంబర్, పుట్టిన తేదీని నమోదు చేయడం ద్వారా అధికారిక బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా ఫలితాలను తెలుసుకోవచ్చు. అలాగే టీవీ9 వెబ్ సైట్ ద్వారా కూడా విద్యార్థులు తమ ఫలితాలను తెలుసుకోవచ్చు. ఈ సారి మార్కుల రూపంలో ఫలితాలను విడుదల చేస్తారా.. లేక గ్రేడ్ ల వారిగా ఫలితాలను విడుదల చేస్తారా అన్నది తెలియాల్సి ఉంది. అలాగే పరీక్షా ఫలితాల రోజే ఇంప్రూమెంట్, సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధించిన తేదీలను ప్రకటించనున్నారు ఇంటర్ బోర్డు అధికారులు. వాటి ఫీజు వివరాలు కూడా ఏప్రిల్ 12న విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది.

## సీఎంగా మళ్లీ జగన్ గెలిస్తేనే అన్ని వర్గాలకు న్యాయం: మంత్రి బొత్స



విజయనగరం జిల్లా: బడుగు, బలహీన వర్గాలకు సీఎం జగన్ నాయకత్వం అవసరమని, ఆయన గెలిస్తేనే న్యాయం జరుగుతుందని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. విజయనగరంలో వైఎస్సార్సీపీ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు కష్టపడితే మళ్లీ మన గౌరవం నిలిబెట్టుకుంటామని గుర్తుంచుకోవాలన్నారు. చిన్న చిన్న మనస్పర్థలు ఉన్న వాటిని పక్కన పెట్టి పనిచేయాలని పిలుపునిచ్చారు."మనపై వచ్చే వ్యతిరేక వార్తలు, ప్రచారాలును తిప్పికొట్టాలి. ఈ రోజున మీడియా కన్నా.. సోషల్ మీడియా పవర్ ఫుల్‌గా ఉంది. సోషల్ మీడియా ద్వారా మన ప్రచారం పెంచండి. రాష్ట్రంలో పేదరికం ఐదేళ్లలో గణనీయంగా తగ్గింది. వ్యవసాయం కూడా అభివృద్ధి బాటలో ఉంది. అన్ని వ్యవస్థల్లో సమూల మార్పులు చేసి ఇతర రాష్ట్రాలును వెనక్కినెట్టి ముందు వరసలోకి వచ్చాం. చంద్రబాబు హయాంలో కూటమి దోపిడీ, దౌర్జన్యాల కూటమి. చంద్రబాబుకి చెప్పుకోవడానికి ఏమిలేక బురద జల్లుతున్నారు. ఆయనలాగా జగన్ పేజీలు పేజీలు మేనిఫెస్టో హామీలు ఇవ్వలేరు. ఇచ్చిన మాటను, హామీని నెలబెట్టుకొని ఓటు అడుగుతున్న ఏకైక వ్యక్తి సీఎం జగన్" అని మంత్రి బొత్స అన్నారు.'చంద్రబాబు 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసిన హయాంలో ఏ రోజుయిన ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదు. మాయ మాటలు చెప్పే చంద్రబాబును ఎవరు నమ్మే పరిస్థితుల్లో లేరు. అసమ్మతితో ఉన్న నాయకులను పట్టించుకోకండి. వారు వెళ్లిపోయిన పార్టీకి వచ్చిన నష్టం ఏమి లేదు. జగన్ నాయకులను నమ్ముకోలేదు..ప్రజలనునమ్ముకున్నాడు.ప్రజల్లో ఆయనకి ఉన్న అభిమానం ఎవరు చేరపలేనిది. వైఎస్ జగన్ మళ్లీ సీఎం అవుతారనేది100శాతం నిజం" అని మంత్రి బొత్స పేర్కొన్నారు.పురందేశ్వరి ఐఏఎస్, ఐపీఎస్‌లు మీద లెటర్స్ రాస్తున్నారు. హెరిటేజ్ సంస్థ మేనేజర్లును పెట్టి ఎలక్షన్ చేయాలా?. మంచి, చెడు ఏది ఆలోచించకుండా బురద జల్లుతున్నారు. ఇవ్వేమి పట్టించుకోకుండా ఎలక్షన్లలోకి వెళ్లి కష్టపడండి" అని కార్యకర్తలకు మంత్రి బొత్స సూచించారు.

## ఎమ్మెల్సీ కవితకు మరో షాక్

### జైలులోనరే అరెస్ట్ చేసిన సిబిఐ

న్యూఢిల్లీ,ఏప్రిల్11,ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరో షాక్ తగిలింది. మనీ లాండరింగ్ కు సంబంధించి ఈడీ కేసులో ఇప్పటికే ఆమె తీహార్ జైలులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. తాజాగా, కవితను గురువారం ఈ కేసులో సీబీఐఅరెస్ట్ చేసింది. లిక్కర్ కేసుకు సంబంధించి కవితను ప్రశ్నించేందుకు సీబీఐ అధికారులు కోర్టును ఆశ్రయించగా.. న్యాయస్థానం అందుకు అనుమతి ఇచ్చింది. దీంతో ఈ నెల 6న కేంద్ర దర్యాప్తు సంస్థ ఆమెను ప్రశ్నించింది. ఇదే కేసులో గతంలో ఆమెను సీబీఐ ప్రశ్నించింది. తాజాగా, కవితను కస్టడీలోకి తీసుకుంటున్నట్లు ప్రకటించింది. లిక్కర్ స్కాం కేసులో ఢిల్లీ సీఎం కేజీవ్రాల్ తో కలిసి ఆమె కుట్రలు పన్నారని సీబీఐ ఆరోపించింది. ఈ క్రమంలో కవితను జ్యుడీషియల్ కస్టడీ నుంచి సీబీఐ హెడ్ క్వార్టర్స్ కు తరలించనున్నారు. మరోవైపు, కవిత రెగ్యులర్ పిటిషన్ పై ఈ నెల 16న విచారణ జరగనుండగా.. తాజాగా సీబీఐ కస్టడీలోకి తీసుకోవడం సంచలనంగా మారింది. లిక్కర్ స్కాంకు సంబంధించి మనీ లాండరింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితన మార్చి 15న ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. ఆ తర్వాత ఆమెను ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరచగా.. కోర్టు మార్చి 26 వరకూ ఈడీ కస్టడీకి అప్పగించింది. అనంతరం కస్టడీ గడువు ముగియడంతో కోర్టు కవితకు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. దీంతో ఆమెను తీహార్ జైలుకు తరలించారు. రెండు రోజుల క్రితం మళ్లీ కోర్టులో హాజరు పరచగా.. ఆమె జ్యుడీషియల్ కస్టడీని మరో 14 రోజులు పొడిగించింది. దీంతో ఆమె ఈ నెల 23 వరకూ తీహార్ జైలులోనే ఉండనున్నారు. మరోవైపు, కవిత రెగ్యులర్ బెయిల్ పిటిషన్ పై ఈ నెల 16న విచారణ జరగనుంది. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో రోజుకో కీలక పరిణామం చోటు చేసుకుంటోంది. తనకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కవిత దాఖలు చేసిన పిటిషన్ ను రౌస్ అవెన్యూ కోర్టు ఈ నెల 8న కొట్టేసింది. చిన్న కుమారుడికి పరీక్షలు ఉన్నందున ఈ నెల 16 వరకూ మధ్యం తర బెయిల్ ఇవ్వాలని కవిత పిటిషన్ దాఖలు చేశారు.

## పాకిస్తాన్‌కు చేతకాకపోతే మేము సిద్ధంగా ఉన్నాం: రాజ్‌నాథ్ సింగ్

ఢిల్లీ: ఉగ్రవాదం విషయంలో పొరుగు దేశం పాకిస్తాన్‌పై రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఉగ్రవాదాన్ని అరికట్టేందుకు పాకిస్తాన్‌కు చేతకాకపోతే..భారత్ సహకారం అందించడానికి సిద్ధంగా ఉందని అన్నారు. అంతేకానీ, ఉగ్రవాదంతో భారత్‌లో అస్థిర పరిచేందుకు ప్రయత్నాలు చేస్తే ఊరుకోబోమని పాక్‌ను హెచ్చరించారు. ఈ మేరకు జరాజ్‌నాథ్ సింగ్ గురువారం జాతీయ మీడియా ఇంటర్వ్యూలో మాట్లాడారు.'పాకిస్తాన్ అసమర్థంగా ఉందని భావిస్తే.. ఉగ్రవాదాన్ని అంతం చేయటంలో సహకరించడానికి భారత్ సిద్ధంగా ఉంది. భారత్‌లోకి ప్రవేశించి సరిహద్దులు దాటి తప్పించుకునే ఉగ్రవాదులను హతమార్చటంలో భారత్ వెనకడుగు వేయబోదు. ఉగ్రవాదులు భారత దేశంలోని శాంతికి భంగం కలిగిస్తే.. మేము పాకిస్తాన్‌లోకి ప్రవేశించి మరీ ఉగ్రమూకలను మట్టుపెడతాం. భారత్ ఎట్టి పరిస్థితుల్లో ఏ ఇతర దేశంపై దాడి చేయదు. పొరుగు దేశంలోని భూభాగాన్ని అక్రమించుకోదు. కానీ, ఎవరైనా భారత్‌లోని శాంతికి భంగం కలిగిస్తే.. ఏమాత్రం ఊరుకోం' అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.ఇక.. ఇటీవల పాక్‌లో చోటుచేసుకుంటున్న ఉగ్రవాదుల మిస్టరీ హత్యల వెనక భారత్ హస్తం ఉన్నట్లు యూకేకు చెందిన 'దీ గార్డియన్' పత్రిక ఓ నివేదికను వెల్లడించిన విషయం తెలిసిందే. 2019 పుల్వామా దాడుల అనంతరం పాక్‌లోని ఉగ్రవాదులపై భారత్ దృష్టి పెట్టిందని.. ఈ విషయాన్ని ఇరుదేశాల ఇంటెలిజెన్స్ అధికారుల నుంచి సేకరించిన సమాచారం మేరకే ఈ నివేదిక విడుదల చేసినట్లు? గార్డియన్ పత్రిక వెల్లడించింది. గార్డియన్ పత్రిక ఆరోపణలపై భారత్ స్పందిస్తూ.. 'పూర్తిగా తప్పుడు సమాచారమని, భారత వ్యతిరేక ప్రచారమని పేర్కొంది. టార్గెట్ హత్యలు చేయటం భారత విధానం కాదు' అని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది.ఈ నేపథ్యంలో రాజ్‌నాథ్ సింగ్ తాజాగా చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. అయితే రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యలపై పాక్ విదేశాంగ శాఖ స్పందించింది. 'భారత్ వ్యాఖ్యలు రెచ్చగొట్టేలా ఉన్నాయి.



# ప్రత్యేక హోదా... ముగిసిన అధ్యాయమేనా

విజయవాడ, ఏప్రిల్ 11 కేంద్రంలో అధికారంలోకి వస్తే పదేళ్ల పాటు ప్రత్యేకహోదా ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. నిజానికి ఈ హామీ ఏపీ రాజకీయల్లో ప్రకంపనలు సృష్టించాలి ఎందుకంటే ప్రత్యేకహోదా అనేది ప్రజలకు సెంటిమెంట్ గా మారిందని రాజకీయవర్గాలు భావిస్తూ వచ్చాయి. కానీ కాంగ్రెస్ పార్టీ అలాంటి ప్రకటన చేస్తే ఎక్కడా స్పందన లేదు. గతంలో ప్రత్యేకహో? అంశమే హైలెట్ అయ్యేది. కానీ ఇప్పుడు ఎందుకు ప్రజల్లో స్పందన రావడం లేదు ?. ప్రత్యేకహోదా అనేది ముగిసిన అధ్యాయమని ప్రజలు నమ్ముతున్నారా ? . రాజకీయ పార్టీలపై ప్రజలు నమ్మకం కోల్పోయారా ?ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రత్యేకహోదా అనేది భారీ ఎన్నికల ప్రచార అంశం. రెండు ఎన్నికలను ఆ అంశం ప్రభావితం చేసింది. అయితే రెండు సార్లు హామీ నెరవేరలేదు. రెండు సార్లు రెండు రాజకీయ పార్టీలు లాభపడ్డాయి. ఇప్పుడు మరో సారి ఆ టాపిక్ ను ఎత్తేందుకు ప్రధాన రాజకీయ పార్టీలు సిద్ధంగా లేవు. ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకహోదా అంశంపై ప్రధాన రాజకీయ పార్టీలు ఎప్పుడో మాట్లాడటం మానేశాయి. టీడీపీ, వైసీపీ, జనసేన, బీజేపీ పార్టీలు ప్రత్యేకహోదాను ఎన్నికల అంశంగా చేసేందుకు ఆసక్తిగా లేవు. కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం దూకుడుగా ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తోంది. ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల ప్రత్యేకహోదా అస్త్రంలో ప్రధానంగా ఎన్నికల బరిలోకి దిగాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు ఢిల్లీలో ధర్నా కుడా చేశారు. పార్లమెంట్ లో కేంద్రాన్ని నిలదీయాలని వివిధ పార్టీల నేతల్ని కూడా కలిశారు. కొంత మంది ఏఐసీసీ నేతలతో కలిసి ఏపీ భవన్ లో ధర్నా చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేకహోదా విషయంలో ప్రస్తుతం సీఎం జగన్ గతంలో చేసిన భారీ ప్రకటనల్ని మీడియా ముందుకు వినిపించారు. పార్టీలన్నీ ఏపీని మోసం చేశాయని అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రత్యేకహోదాను ఇస్తామని రాహుల్ గాంధీ చెబుతున్నారు. గతంలోనూ ఆదే ప్రధాన హామీగా ఉంది. ప్రత్యేకహోదా పై ప్రజల్లో ఉన్న సెంటిమెంట్ ప్రకారం చూస్తే.. కాంగ్రెస్ హామీపై విస్తృతమైన చర్చ జరగాల్సి ఉంది. కానీ అలాంటి పరిస్థితే లేదు. ఎవరూ పట్టించుకోవడం లేదు. 2014 ఎన్నికల్లో ఐదేళ్లు కాదు.. పదేళ్లు హోదా ఇస్తామని ఎన్డీఏ హామీ ఇచ్చింది. ప్రత్యేకహోదా వల్ల స్పష్టంగా ఎలాంటి ప్రయోజనాలు వస్తాయన్న స్పష్టత ఎవరికీ లేదు. కానీ .. ప్రత్యేకహోదా అనే పేరులోనే ఓ ఎమోషన్ ఉంది. అది ప్రజల్ని ఆకట్టుకుంది. అయితే ప్రత్యేకహోదా ఇవ్వలేదు. ఆ పేరుతో వచ్చే ప్రయోజనాల కన్నా ఎక్కువ ఇస్తామని కేంద్రం చెప్పింది. కానీ ఎవరూ నమ్మలేదు. ఏపీలో రాజకీయ పార్టీలు అసలు అంగీకరించలేదు. ప్రత్యేకహోదా వస్తే ప్రతి జిల్లా హైదరాబాద్ అవుతుందని జగన్ చెప్పారు. ఇన్‌కంట్యాక్స్ కూడా కట్టాల్సిన అవసరంలేదని జగన్ గొప్పగా చె?ప్పేవారు. ప్రతీ నెలా దీక్షలు చేసేవారు. విద్యా సంస్థల్లో సమావేశాలు పెట్టారు. విద్యార్థులతో ఆవేశపూరిత ప్రసంగాలు ఇప్పించేవారు. ఆయన శ్రమ ఫలించింది.. ఇరవై రెండు ఎంపీ సీట్లు గెల్చుకున్నారు. కానీ ప్రత్యేకహోదాపై ఆయన కనీస పోరాటం చేయలేకపో?యరు. భారీ మెజార్టీ పొందిన సీఎం జగన్ హోదా కోసం ఆయన ఈ ఐదేళ్లలో చిన్న ప్రయత్నం కూడా చేయలేదన్న ఆరోపణలు ఉన్నాయి. రాజ్యసభలో కేంద్రానికి వైసీపీ ఎంపీల మద్దతు కీలకం అయినప్పుడు కూడా ఎలాంటి షరతులు పెట్టలేదు. దీంతో జగన్ తీరుపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఇప్పుడు హోదా అంశాన్ని మొత్తంగా పక్కన పెట్టేశారు. గత రెండు ఎన్నికల్లోనూ ఇదే ఎన్నికల అంశం అయింది. హామీ?లు ఇచ్చిన రాజకీయ పార్టీలు లాభపడ్డాయి. కానీ హోదా మాత్రం రాలేదు. దీంతో ఈ అంశంపై ప్రజల్లో ఆసక్తి తగ్గిపోయినట్లయింది. ప్రత్యేకహోదా అంశాన్ని రెండు ఎన్నికల్లో వాడేశారు కానీ ప్రత్యేకహోదా రాలేదు. చంద్రబాబు హయాంలో ప్రత్యేక ప్యాకేజీ అయినా వచ్చింది కానీ.. వైసీపీ హయాంలో అసలు ఊసే లేదు. కావాల్సినన్ని అప్పులు ఇస్తున్నారు కదా.. అదే హోదా అనుకున్నారన్న సెటైర్లు వినిపిస్తూ వస్తున్నాయి. అయితే ఇప్పుడు రాజకీయ పార్టీలు మళ్లీ ప్రత్యేకహోదా అంటే ప్రజలు ఎంత మేర నమ్ముతారన్న సందేహాలు సహజంగానే వస్తున్నాయి. ప్రజల్ని నమ్మించగలిగితే.. ఆ నినాదం ఎత్తుకున్న వారికి రాజకీయంగా మేలు జరుగుతుంది.

కానీ రాజకీయ పార్టీలు పదే పదే మోసం చేయడం వల్ల ప్రజలు నమ్మకం కోల్పోయిన పరిస్థితి కనిపిస్తోంది. రాజకీయ పరంగా ఎలాంటి డిమాండ్ అయినా ప్రజల్లో స్పందన ఉంటేనే.. రాజకీయ పార్టీలు ముందుకు తీసుకెళ్తాయి. ఆ డిమాండ్ ఎవరికీ ఆసక్తి లేదనుకుంటే... వదిలేస్తాయి. ఇప్పుడు ప్రత్యేకహోదా విషయంలో ప్రజల్లో ఎలాంటి ఎమోషన్ లేదని రాజకీయ పార్టీలు గుర్తించాయి. అందుకే అసలు ప్రస్తావించడం లేదు. అంతే కాదు.. ప్రస్తావించిన రాజకీయ పార్టీలు నమ్మే పరిస్థితి లేదు. పదేళ్లు ఇస్తామన్న పార్టీలు.. మెడలు వంచుతామన్న పార్టీలు.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఏమీ చేయలేకపోయాయి. అందుకే ఇప్పుడు ప్రత్యేకహోదా ముగిసిన అధ్యాయంగా మారింది. విషాదం ఏమిటంటే హోదా పేరు లేకుండా అందులో ఉన్న ప్రయోజనాలు అన్నీ కల్పిస్తామని కేంద్రం హామీ ఇచ్చినా వాటినీ తెచ్చుకోలేకపోవడం.

## కాంగ్రెస్ నుంచి ఐదుగురు బహిష్కరణ

మచిలీపట్నం,కృష్ణాజిల్లాలో క్రమ శిక్షణారాహిత్యంగా వ్యవహరిస్తూ పార్టీ ముఖ్య నేతలపై నిరాధార ఆరోపణలు చేసిన ఐదుగురు వ్యక్తులను కాంగ్రెస్ పార్టీ నుండి ఆరు సంవత్సరాలు బహిష్కరిస్తున్న ట్టు జిల్లా అధ్యక్షులు సంజీవ్ రెడ్డి తెలిపారు. మచిలీపట్నంకు చెందిన దాదా సాహెబ్, శాంతిరాజు, కోన నాగార్జున, గన్నవరంకు చెందిన షేక్ ఛాన్ బాషా, పెడనకు చెందిన కేదారేశ్వరరావులను పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్టు ఆయన తెలిపారు.తమకు టికెట్లు దక్కలేదన్న అక్కస్సుతో ఈ ఐదుగురు పార్టీలో క్రమశిక్షణ తప్పి నిరాధార ఆరోపణలు చేశారన్నారు. క్రమశిక్షణా చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు సంజీవ్ రెడ్డి తెలిపారు. నేటి నుండి బహిష్కరణకు గురైన వారితో కాంగ్రెస్ పార్టీకి ఎటువంటి సంబంధం లేదన్నారు. పార్టీలో ఉన్న నేతలు వీరితో సత్సంబంధాలు తెలిస్తే వారిపై కూడా ఇటువంటి కఠిన చర్యలే ఉంటాయని సంజీవ్ రెడ్డి హెచ్చరించారు.

## అవినీత కథనం పై స్పందించిన విప్ ఉదయభాను

విజయవాడ ,ఓ పత్రికలో తనపై వచ్చినఅవినీతికథనంపై ప్రభుత్వ విప్ శాసనసభ్యులు సామినేని ఉదయ భాను తీవ్రంగా స్పందించారు.తనపై వచ్చిన కథనాన్ని ఖండించారు.అనంతరం మాట్లాడుతూ ప్రతిసారి ఎన్నిక లు వచ్చినప్పుడే దినపత్రికలు పనిగట్టుకొని తాను తన కుటుంబ సభ్యు లపై అవినీతి కథనాలు ప్రచురిస్తూ విషం కక్కడం ఆనవాయితీగా మారిందని అన్నారు. ఎన్నికల సమయం లో కాకుండా ఐదేళ్ల కాలంలో తన అవినీతి గురించి ఎందుకు ప్రశ్నించలే కపోతున్నారని నిలదీశారు. తాను అవినీతికి పాల్పడాల్సిన అవసరం లేదని ట్రాన్స్పోర్ట్ తదితర వ్యాపారాలు తనకున్నాయని స్పష్టం చేశారు. దమ్ము ఉన్నాయా అని ప్రశ్నించారు కేవలం తనపై బురద జల్లి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ఇలాంటి కుయుక్తులు పన్నుతున్నారని ఆరోపించారు.

# వైసీపీలోకి కేఈ



కర్నూలు, ఏప్రిల్ 11 మరో వారం రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ రానుంది. నామినేషన్ల ప్రక్రియ కూడా ప్రారంభం కానుంది. అయినా ప్రధాన పార్టీల్లో టికెట్ల పంచాయితీ ఇంకా తేలలేదు. అసంతృప్తులు దారికి రాలేదు. అధినాయకత్వంపై కారాలు మిరియాలు నూరుతూనే ఉన్నారు. అలాంటి సమస్యాత్మక జిల్లాల్లో ఒకటి కర్నూలు. ఇక్కడ టీడీపీకి తలనొప్పులు ఇంకా తగ్గలేదు. కర్నూలు జిల్లాలో తెలుగుదేశం పార్టీకి అండగా ఉంటూ వస్తున్న కెఈ కుటుంబం ఇప్పుడు పార్టీ మారే ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. కేఈ ప్రభాకర్‌కు సీటు రాలేదన్న అసంతృప్తితో ఉన్న ఆ ఫ్యామిలీ ఇప్పుడు ఫ్యాన్ వైపు చూస్తున్నట్టు టాక్ నడుస్తోంది. మొదటి నుంచి తెలుగుదేశం పార్టీలో ఉన్న మాజీ మంత్రి కేఈ ప్రభాకర్ పార్టీ మారుతున్నారన్న వార్త సంచలనంగా మారింది. దీంతో టీడీపీ అధినాయకత్వం అలర్ట్ అయింది. కేఈ కుటుంబాన్ని బుజ్జగించేందుకు నేతలను రంగంలోకి దింపింది. కేఈతోపాటు ఆయన కుటుంబంతో చర్చించేందుకు కీలక నేతలు రంగంలోకి దిగారని పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. అయితే గత రెండు రోజులుగా జరుగుతున్న చర్చలు కొలిక్కి రాలేదని సమాచారం. తనకు సీటు ఇవ్వక పోవడంపై కేఈ ప్రభాకర్ తీవ్ర అసంతృప్తితో ఉన్నారని చెప్పుకుంటున్నారు. అందుకే పార్టీ మారేందుకే నిర్ణయం తీసుకున్నారని టాక్ వినిపిస్తోంది. కుటుంబంలో నెలకొన్న భిన్నాభిప్రాయాల కారణంగా పత్తికొండ సీటును తన సోదరుడు, మాజీ ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి కుమారుడు కేఈ శ్యాంబాబుకు కేటాయించాల్సి వచ్చింది. దాంతో ఆయన డోన్ శాసన సభ స్థానాన్ని ఆశించి అక్కడ కార్యాలయం ప్రారంభించడానికి ప్రయత్నించారు. అయితే పార్టీ అందుకు అంగీకరించలేదు. అప్పుడే ఇంటికి ఒక సీటే ఇవ్వాలని పార్టీ నిర్ణయించిందని వివరించారు. సోదరులిద్దరూ ఏకాభిప్రాయానికి వచ్చి ఒక పేరు చెబితే వారికే టికెట్ కేటాయిస్తామని పేర్కొన్నట్లు వెల్లడవుతోంది. తరువాత పార్టీ ప్రకటించిన తొలి జాబితాలో పత్తికొండ శ్యాంబాబుకు, డోన్ స్థానాన్ని కేంద్ర మాజీ మంత్రి కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డికి కేటాయించారు. ఈ టికెట్ల కేటాయింపుపై కేఈ ప్రభాకర్ స్పందించలేదు కానీ డోన్‌లో తాను వ్యతిరేకిస్తున్న సుబ్బారెడ్డికి టికెట్ ఇవ్వకపోవడంతో సంతృప్తి చెందారని అనుకున్నారు. అయితే కొద్ది రోజుల నుంచి మౌనంగా ఉన్న ఆయన పార్టీ మారేందుకు ప్రయత్నాలు ప్రారంభించడంతో టిడిపి చర్చలు జరిపింది. కేఈ ప్రభాకర్ అసంతృప్తిని గుర్తించిన వైసిపి నాయకులు కొందరు ఆయనతో చర్చించి పార్టీలోకి ఆహ్వానించేందుకు రంగం సిద్ధం చేశారని తెలిసింది. ఇందులో కర్నూలు లోక్ సభ స్థానాన్ని కేటాయించేందుకు కూడా సుముఖత వ్యక్తం చేసినట్లు చర్చ సాగుతోంది. దీనికి ఓకే చెప్పారని కూడా అంటున్నారు. పార్టీ మార్పు మినహా ఇతర అంశాలు చర్చించాలని లేదంటే వెళ్లవచ్చని తెలుగుదేశం పార్టీ నాయకులకు చెప్పేశారట. ఇప్పటికే కర్నూలు లోక్ సభ స్థానాన్ని బివై రామయ్యకు కేటాయించింది వైసీపీ. ఆయన నియోజకవర్గంలో పర్యటిస్తూ పార్టీ నేతలతో ప్రచారం చేసుకుంటున్నారు. ఇలాంటి సమయంలో కేఈ ప్రభాకర్‌కు టికెట్ ఇస్తే పార్టీలో గందరగోళం నెలకొంటుందని వైసీపీ నేతలు అంటున్నారు. ఈ స్థానాన్ని వాల్మీకులకు కేటాయించడంతో పలువురు నేతలు మౌనంగా ఉన్నారు. ఇప్పుడు ఆ స్థానాన్ని మరో సామాజికవర్గానికి కేటాయిస్తే ఇబ్బందులు వస్తాయన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. కేఈ ప్రభాకర్ పార్టీ మారితే వారి కుటుంబానికి, సామాజిక వర్గానికి చెందిన ఓటు బ్యాంకు ప్రధానంగా ఎటు వెళ్తుందన్న చర్చ సాగుతోంది. మెజారిటీ ఓటర్లు కేఈ వెంట వెళ్తారా లేదా అన్నది లెక్కలు వేస్తున్నట్లు సమాచారం. కేఈ పార్టీ మారకుండా ఉండేందుకు అన్నదమ్ముల మధ్య తలెత్తిన విబేధాల పరిష్కారానికి టిడిపి నేతలే కాకుండా కేఈ సన్నిహితులు కృషి చేస్తున్నట్లు తెలుస్తోంది. ఐక్యంగా ఉంటేనే మంచిదని లేదంటే రాజకీయంగానే కాకుండా ఇతర ఇబ్బందులు తలెత్తే ప్రమాదం లేకపోలేదని హెచ్చరిస్తున్నట్లు సమాచారం. అన్ని వైపుల నుంచి ఒత్తిడి తీవ్రంగా ఉన్న వేళ కేఈ ప్రభాకర్ ఎలాంటి నిర్ణయాన్ని తీసుకుంటారో అన్న ఆసక్తి నెలకొంది. మొత్తం మీద కేఈ విషయం ఒక్కసారిగా తెరపైకి రావడం జిల్లా రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

## కలి'విడి'గా నేతలు

తిరుపతి, ఏప్రిల్ 11ఎన్నికల సంగ్రామం వేడెక్కింది. రాష్ట్ర వ్యాప్తంగా పోటీ చేసే అభ్యర్థుల జాబితా పూర్తి కాగా కొన్నిచోట్ల మినహా అన్ని ప్రాంతాల్లో ప్రచారం ఊపందుకుంది. ఈ నేపథ్యంలో కండువాలు మార్చే వారి సంఖ్య పెరుగుతోంది. ఇక్కడో అడుగు... అక్కడో అడుగు వేస్తూ సమయం కోసం వేచి చూస్తున్నారు. ఇంకొందరు ఏకంగా కండువాలు మార్చేసి టికెట్లు పొందారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 14 శాసనసభ నియోజకవర్గాలు, 3 లోక్ సభ నియోజకవర్గాలు ఉన్నాయి. ఇక్కడ నుంచి అనేక మంది రాజకీయ నాయకులు రాష్ట్ర స్థాయి నాయకులుగా చెలామణి అవుతున్నారు. కండువాలు మారుతున్నాయి. జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో వైసీపీ నుంచి టీడీపీ, జనసేన, కాంగ్రెస్ లోకి అక్కడి నుంచి వైసీపీలోకి... ఇలా అక్కడి వారు ఇక్కడికి... ఇక్కడి వారు అక్కడికి మారుతున్నారు. ఇందులో ఓటు బ్యాంకు మినహా మరే ఉపయోగం లేని నాయకులు కొందరైతే ఓటు బ్యాంకు అధికంగా ఉన్న వారు మరికొందరు. కొందరు పంచాయితీ స్థాయిలో ప్రభావం చూపగలిగితే... ఇంకొందరు నియోజకవర్గ స్థాయిలో పేరు ఉన్న నాయకులు. ప్రతి పార్టీలో కొత్తగా సీనియర్... జూనియర్ల వివాదం నెలకొంది. పార్టీ అభివృద్ధి కోసం పని చేసిన వారు కొత్తగా వచ్చిన వారిని ఆహ్వానిస్తున్నారు. కాని సీనియర్లతో సమానంగా కూర్చోబెట్టడం, వారి కంటే జూనియర్లకు ప్రాధాన్యత ఇవ్వడాన్ని తట్టుకోలేకపోతున్నారు. దీనిపై ఆయా పార్టీల అభ్యర్థులు పెద్దగా పట్టించుకోవడం లేదు. దీంతో సీనియర్ నాయకులు వారి వార్డు, పంచాయితీకి తప్ప పార్టీ కార్యక్రమాలకు పెద్దగా హాజరుకావడం లేదు. ఇది నచ్చని వారు పార్టీ మారిపోతున్నారు. వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యేలను చాలా వరకు అభ్యర్థులుగా ప్రకటించింది. కొన్ని చోట్ల వేరే పార్టీలోని వారికి సీట్లు కేటాయించింది. దీంతో అంత వరకు పని చేసిన వారు బయటకు వెళ్లిపోయి వేరే పార్టీల్లో టికెట్లు దక్కించుకున్నారు. వైసీపీ నుంచి బయటకు వచ్చిన వారిలో తిరుపతి జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు, తిరుపతి ఎంపీ అభ్యర్థిగా బీజేపీ తరపున వరప్రసాద్, కాంగ్రెస్ పూతలపట్టు నుంచి ఎంఎస్ బాబు, మదనపల్లి షాజహాన్ బాషా, రాజంపేట ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఉన్నారు. వీరికి ఆయా పార్టీలలో ఉన్న నేతలు ఎంత వరకు సహకరిస్తారు అనేది మాత్రం ప్రశ్నార్థకంగా

## విశాఖలో ఎస్పీఎఫ్ కానిస్టేబుల్ ఆత్మహత్య

విశాఖపట్నం ,ఎస్పీఎఫ్ కానిస్టేబుల్ శంకర్రావు గన్ తో కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గురువారం ఉదయం ఐదు గంటలకు డ్యూటీకి హాజరైన శంకర్రావు, తన వద్ద ఉన్న ఎస్ఎల్ఆర్ గన్ తో కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు నిర్ధారించారు. ఐఓబి బ్యాంకులో గన్ మాన్ గా విధులు నిర్వహిస్తున్న శంకర్రావుకు భార్య, ఇద్దరు పిల్లలు వున్నారు. ద్వారక పీఎస్ పరిధిలో ఘటన జరిగింది.

## మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు.


ఎమ్మిగనూరు పట్టణంలోని స్థానిక సంజీవయ్య నగర్ నందు మహాత్మా జ్యోతిరావుపూలేజయంతి సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల. నరసన్న మహాత్మా జ్యోతి రావు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి వేడుకలు చేసుకున్నారు. ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ మహాత్మా జ్యోతి రావు పూలే అంబెడ్కర్‌గురువుఅని,అలాగే బడుగు,బలహీనవర్గాలవెనుక బాటుతనంకు విద్య లేకపోవటం కారణమని తెలుసుకొని మొదటగా తన భార్య సావిత్రిబాయి పూలే కు విద్య నేర్పించి, మహానుభావుడు జ్యోతి రావు పూలే అని తెలిపారు.

# వాలంటీర్లపై చంద్రబాబు గురి..

విజయవాడ, ఏప్రిల్ 11 ఆంధ్రప్రదేశ్ లో వాలంటీర్ల చుట్టూ రాజకీయం నడుస్తోంది. దాదాపుగా రెండున్నర లక్షల మంది ఓటర్లు ఉన్నారు. వారి ఓట్లు మాత్రమే కాదు.. వారు ఇతర ఓట్లను ప్రభావితం చేయగలరని అనుకుంటున్నారు. అందుకే అన్ని రాజకీయ పార్టీలు వాలంటర్లపై దృష్టి పెట్టాయి. వాలంటీర్లు తమకు పేటెంట్ అని వైఎస్ఆర్‌సీపీ గట్టిగా నమ్ముతోంది. కానీ ఎన్నికల సమయం దగ్గరకు వచ్చేసరికి వ్యూహాత్మక తప్పిదాలతో వాలంటీర్ల ఆదరణను కొనసాగింప చేసుకునేందుకు ఇబ్బదులు పడుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డికి వాలంటీర్లపై ఉన్న నమ్మకం అంతా ఇంతా కాదు. వాలంటర్లను నియమించినప్పటి నుండి ఆయన పార్టీ క్యాడర్ ను కూడా పట్టించుకోలేదని వాలంటీర్లకే ప్రాధాన్యం ఇచ్చారన్న అభిప్రాయం ఉంది. చివరికి వాలంటీర్లకు రాజకీయ భవిష్యత్ ను ఇస్తానని కూడా ప్రకటించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం జరిగిన మంచిని చెప్పాలని వాలంటీర్లకు దిశానిర్దేశం చేశారు కానీ..క్యాడర్ విషయంలో జగన్ పెద్దగా పట్టించుకోలేదు. ఆ అసంతృప్తి పార్టీ క్యాడర్ లో ఉందని అనిపించినప్పటికీ ఆయన తగ్గలేదు. వాలంటీర్లే నా సైన్యం అని వైసీపీ అధినేత బహిరంగంగా ప్రకటించుకున్నారు. పార్టీ క్యాడర్, నేతల గురించి ఏ పార్టీ అధ్యక్షుడు అయినా ఎక్కువగా చెప్పుకుంటారు. కానీ జగన్ మాత్రం వాలంటీర్ల గురించి చెబుతూంటారు. అది ఆ వ్యవస్థకు ఆయన ఇస్తున్న ప్రాధాన్యత అనుకోవచ్చు. వాలంటీర్ల విషయంలో కొన్ని వివాదాస్పద నిర్ణయాలను వైసీపీ తీసుకుంటోంది. ఎన్నికల కోడ్ ఉన్నందున వాలంటీర్ల వ్యవస్థను ఈసీ అంగీకరించదు. ఇది అందరికీ తెలిసిన విషయమే. అయితే పించన్ పంపిణీని వాలంటీర్లతో వద్దని చెప్పినందున ఆ వ్యవస్థే లేదన్నట్లుగా వైసీపీ నేతలు మట్లాడుతున్నారు. ముఖ్యంగా సీఎం జగన్ కూడా వాలంటీర్ల వ్యవస్థ రద్దయిపోయిందన్నట్లుగా మాట్లాడుతున్నారు. తాను మళ్లీ సీఎం అవగానే మొదటి సంతకం పెడతానంటున్నారు. దీంతో వాలంటీర్ల వ్యవస్థ రద్దయిపోయిందా అన్న డౌట్స్ వస్తున్నాయి. అదే సమయంలో.. కొన్ని చోట్ల రాజీనామాలకు పట్టుబడుతున్నారు వైసీపీ నేతలు. వాలంటీర్లు రాజీనామా చేసి వైసీపీకోసం ప్రచారం చేయాలని అంటున్నారు. కానీ పెద్దగా రాజీనామాలు చేయడం లేదు. రెండున్నరక లక్షల మంది వాలంటీర్లలో ఐదు వేల మంది రాజీనామాలు చేసి ఉంటారని అంచనా వేస్తున్నారు. వాలంటీర్ల విషయంలో చంద్రబాబు వ్యూహాత్మక రాజకీయం చేస్తున్నారు. వాలంటీర్లందరికీ చంద్రబాబు బంపర్ ఆఫర్ ఇస్తున్నారు. ప్రజలకు సేవ చేసేలా ఉండే వాలంటీర్లకు ఎలాంటి సమస్యా ఉండదని అంటున్నారు. అంతే కాదు.. తాము అధికారంలోకి వస్తే వాలంటీర్ల నెలకు రూ. యాభై వేల వరకూ సంపాదించుకునేలా ఏర్పాట్లు చేస్తామని ఇంతకు ముందు హామీ ఇచ్చారు. తాజాగా ఉగాది రోజున.. వాలంటీర్ల గౌరవ వేతనం పదివేలు చేస్తామని ప్రకటించారు. వైసీపీ నేతలు చెప్పినట్లుగా చేయవద్దని ఆయన షరతు పెట్టారు. వారు చెప్పింది విని మోసపోవద్దని హెచ్చరిస్తున్నారు. రాజీనామా లు చేసిన వాలంటీర్లకు అసలు చాన్స ?ఉండదు. వాలంటీర్లలో చాలా మంది వైసీపీ కార్యకర్తలే. ఈ విషయాన్ని ఆ పార్టీ నేతలే చెబుతూంటారు. స్వయంగా సీఎం జగన్ కూడా చెబుతూంటారు. ఐదు వేల రుపాయల గౌరవ వేతానికి వాలంటీర్లు చేరారు. రెండున్నర లక్షల మంది యువత ఐదేళ్లుగా అదే పని చేస్తూ ఉన్నారు. ఈ రోజుల్లో ఐదు వేల రూపాయలతో ఇంటి అద్దె కూడా కట్టుకోలేరు. వాలంటీర్ గా పని చేస్తూ ఇతర ఉద్యోగాలు చేయలేరు. ఎందుకంటే.. పెన్షన్ల పంపిణీనే కాదు.. ఆస్తి పన్ను వసూలు దగ్గర నుంచి ప్రభుత్వానికి చెందిన ప్రతీ పనిని వాలంటీర్లే చేస్తున్నారు. అందుకే వారు కూడా.. తమ భవిష్యత్ కు భరోసా కోరుకుంటున్నారు. వారి కోరికలోనూ తప్పులేదు. ఏళ్ల తరబడి సేవ చేసుకుంటూ ఉంటే కుటుంబాలను ఎలాపోషించాలన్న టెన్షన్ వారికి ఉంటుంది. ఐదేళ్లు కష్టపిన తమకు ఎన్నికలకు ముందు సీఎం జగన్ ఏదో ఓ దారి చూపిస్తారని అనుకున్నారు. చివరికి రాజీనామాలు చేయిస్తూండటం.. వారిలో అసంతృప్తిని పెంచుతోంది.

## మళ్లీ స్వతంత్రంగా ఆమంచి

ఒంగోలు ఏప్రిల్ 11 ఏపీలో ఎన్నికల వేళ రాజకీయం రసవత్తరంగా మారుతోంది. ప్రధాన పార్టీలన్నీ ప్రచారంలో దూసుకెళ్తున్నాయి. అటు.. పలు నియోజకవర్గాల్లో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఒక పార్టీ నుంచి సీటు ఆశించి భంగపడ్డ నేతలు.. మరో పార్టీలో టిక్కెట్లు వెతుక్కుంటున్నారు. దాంతో.. ఎవరు ఏ పార్టీ నుంచి పోటీ చేస్తారో అర్థం కాని పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలోనే.. బాపట్ల జిల్లా చీరాలలో వైసీపీ నుంచి టిక్కెట్ ఆశించిన మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్‌కు చాన్స్ దక్కకపోవడంతో కొద్దిరోజుల క్రితం ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. తాజాగా.. బాపట్ల జిల్లా వేటపాలెం మండలం పందిళ్ళపల్లిలో అనుచరులతో సమావేశం నిర్వహించి అభిప్రాయాలు సేకరించారు ఆమంచి కృష్ణమోహన్. కాంగ్రెస్ నుంచి చీరాల ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయాలని అనుచరులు సూచించినట్లు చెప్పారు. అందుకే.. కాంగ్రెస్‌లో చేరి చీరాల నుంచి పోటీ చేయబోతున్నానని ప్రకటించారు.ఇక.. వైసీపీకి, టీడీపీకి సమాన దూరం పాటించాలని డిసైడ్ అయ్యానన్నారు. వైసీపీ, టీడీపీతో తనకు ఎలాంటి వ్యక్తిగత విభేదాలు లేవని.. టీడీపీలో చంద్రబాబు, వైసీపీలో వైఎస్ జగన్ ఎంతో గౌరవించారని తెలిపారు. త్వరలోనే ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలను చీరాల బహిరంగ సభకు ఆహ్వానించి కాంగ్రెస్‌లో చేరుతానని స్పష్టం చేశారు ఆమంచి కృష్ణమోహన్. గత ఎన్నికల్లో చీరాల నుంచి వైసీపీ తరఫున పోటీ చేసిన ఆమంచి కృష్ణమోహన్.. టీడీపీ అభ్యర్థి కరణం బలరాం చేతిలో ఓడిపోయారు. ఆ తర్వాత బలరాం వైసీపీలోకి చేరడంతో ఆమంచిని పర్చూరు ఇన్‌ఛార్జ్‌గా నియమించారు. పర్చూరు నుంచి పోటీకి ససేమిరా అనడంతో అక్కడ వేరే అభ్యర్థిని ప్రకటించింది వైసీపీ.



# కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ లలో పటిష్ఠ ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.కె.శ్రీనివాసులు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 11–పోలింగ్ అనంతరం ఈవీఎంలను స్ట్రాంగ్ రూంల్లో భద్రపరిచేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.కె.శ్రీనివాసులు సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం నంద్యాల శివారు ప్రాంతంలోని ఆర్ జి ఎం ఇంజనీరింగ్ కాలేజీ, శాంతిరాం మెడికల్ కళాశాల, శాంతిరాం ఫార్మసీ కాలేజీలలో సాధారణ ఎన్నికల కోసం ఏర్పాటు చేస్తున్న కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ లను జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి తో కలిసి పరిశీలించి కట్టుదిట్టమైన ఏర్పాట్లపై అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ లలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై దృష్టి సారించి త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్డిఓ మల్లికార్జునరెడ్డి, తాసిల్దార్ చంద్రశేఖర్ లను ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ లలో విద్యుత్ సౌకర్యం, సీసీటీవీ కెమెరాలను అమర్చడంతో పాటు బ్యారికేడింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో టేబుళ్ల ఏర్పాటు, రాజకీయ పార్టీల ఏజెంట్లు కూర్చునేందుకు చుట్టూరా బారి కేడింగ్, అభ్యర్థులు, ఏజెంట్లు వచ్చి వెళ్లేందుకు ప్రత్యేక దారి తదితర ఏర్పాట్లను ఎన్నికల కమిషన్ సూచించిన నిబంధనల మేరకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. చేపట్టిన ఏర్పాటలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అలాగే కౌంటింగ్ కేంద్రాల వద్ద రిసెప్షన్ సెంటర్, మీడియా సెంటర్ ఏర్పాటు కోసం చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు చెందిన కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ లకు సంబంధించి చేస్తున్న ఏర్పాట్లపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ స్ట్రాంగ్ రూముల దగ్గర కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తుతో నిరంతర నిఘా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

## రంజాన్ ప్రార్థనలలో పాల్గొన్న పలువురు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 11–నంద్యాల లోని మస్జీద్ ఏ ఆల్‌ఫుర్‌ఖాన్ ఈద్గా లో జరిగిన రంజాన్ పండుగ ప్రార్ధనల్లో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి , ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా , ఎంపీ పోచబ్రహ్మానంద రెడ్డి మాజీ ఏపీపీఎస్సీ మెంబర్ డాక్టర్ నౌమాన్. తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ నంద్యాల లో మత సామరస్యానికి ప్రతికగా ప్రజలు కలిసి మెలిసి జీవించాలని కోరుతూ ప్రార్ధనలు నిర్వహించారు.ప్రార్ధనల్లో భారీగా పాల్గొన్న ముస్లింలు , రంజాన్‌పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి ఎమ్మెల్సీ ఇస్సాక్ ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డి, మాజీ ఏపీపీఎస్సీ మెంబర్ డాక్టర్ నౌమాన్. వైసీపీ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా మహాత్మ శ్రీ జ్యోతి రావు పూలె జయంతి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 11– భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి పురందేశ్వరి ఆదేశాల మేరకు మహాత్మ శ్రీ జ్యోతిరావు పూలే గారి జయంతి సందర్భంగా బిజెపి నంద్యాల పార్లమెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ అభిరుచి మధు ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం నిర్వహించారు. బిజెపి నంద్యాల జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ అభిరుచి మదు మాట్లాడుతూ కులాలను అంటరానితనాన్ని అసమాన తలను దూరం చేసి ఆధునిక హిందూ సమాజ నిర్మాణానికి కృషి చేశారు. అని కార్మిక ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ సమన్వయ కమిటీ నాయకులు కసెట్టి చంద్రశేఖర్. కిసాన్ మోర్చాజిల్లా అధ్యక్షులుతాడి రామకృష్ణారెడ్డి. పట్టణ కార్యదర్శి లక్ష్మిరెడ్డి. బాలముని. కిరణ్. నాగమద్దిలేటి.. జ్యోతి. మహిళా మోర్చా అధ్యక్షురాలుబత్తిని స్వాతి. పట్టణ నాయకులు..సాయి.. నాగమద్దిలేటి.. సుబ్బారావు.. నాగేంద్రబాబు.. ప్రశాంత్..మోడీ శ్రీనివాసులు.. నర్సయ్య..బిజెపి నాయకులు.. కార్యకర్తలు.. పాల్గొన్నారు.

# బద్వేలు అసెంబ్లీలో త్రిముఖ పోటీ

**నువ్వా నేనా అనే విధంగా మూడు పార్టీల అభ్యర్థులు**
**తీవ్రమైన ఎన్నికల సమరం**
**తాడోపేడో తేల్చుకుంటున్న అభ్యర్థులు**

బద్వేలు,బద్వేలు అసెంబ్లీలో త్రిముఖ పోటీ ఏర్పడింది. నువ్వా నేనా అనే విధంగా మూడు పార్ట్ ల అభ్యర్థులు పోటీ పడుతున్నారు. తాడోపేడో తేల్చుకునే విధంగా వారు పోటీ పడుతున్నారు. బద్వేలు అసెంబ్లీ కూటమి అభ్యర్థిగా బొజ్జ రోశయ్య వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా డాక్టర్ సుధా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా విజయజ్యోతి పోటీ పడుతున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ మద్దతుగా పార్టీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో బస్సు యాత్ర చేసి కార్యకర్తలు నాయకుల్లో ఉత్సాహం నింపారు. కాగా కూటమి అభ్యర్థి బొజ్జ రోశయ్య రాజకీయాలకు పూర్తిగా కొత్త. నామినేషన్ల ఈనెల 18వ తేదీ నుంచి ప్రారంభం అవుతుండడంతో రాజకీయాలు మరింత రసకందాయంలో పడ్డాయద్వేలు అసెంబ్లీలో పొలిటికల్ హీట్ పెరిగింది నువ్వా నేనా అనే విధంగా కూటమి అభ్యర్థి బొజ్జ రోశయ్య వైకాపా అభ్యర్థి డాక్టర్ సుధా పోటీ పడుతున్నారు. ఇంకా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయ జ్యోతి పోటీ పడుతున్నారు. ఇతర పార్టీల తరఫున పలువురు ఎమ్మెల్యే బరిలోకి దిగేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ప్రధాన పోటీ మాత్రం కూటమి అభ్యర్థి వైకాపా అభ్యర్థి కాంగ్రెస్ పార్టీ మధ్య ఉంటుంది. ప్రధాన విషయం ఏమంటే మొట్టమొదటిసారి తెలుగుదేశం పార్టీ ఎన్నికల్లో లేకుండా పోయింది మొన్నటి వరకు తెలుగుదేశం పార్టీ బాగా ప్రచారం చేసింది కానీ పొత్తుల్లో భాగంగా బద్వేల్ అసెంబ్లీ బిజెపికి కేటాయించడంతో తప్పని సరి పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొజ్జ రోశయ్య బిజెపిలో చేరారు ఆ పార్టీ కండువా కప్పుకున్నారు పార్టీలో చేరిన రెండు రోజులకే ఆయనను పార్టీ అభ్యర్థిగా బిజెపి ప్రకటించింది దీంతో బొజ్జ రోశయ్యకు తెలుగుదేశం జనసేన బిజెపి సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. గత ఆరు నెలలుగా బద్వేలు నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆమె కుమారుడు పార్టీ యువ నేత రితేష్ కుమార్ రెడ్డి విస్తృతంగా ప్రచారం చేశారు. అంతేగాక యువ నేత తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం ఏడు మండలాల్లో 310 కిలోమీటర్లకు పైగా పాదయాత్ర చేశారు. పాదయాత్రకు ప్రజల నుండి ఊహించని విధంగా స్పందన వచ్చింది అప్పట్లో టిడిపి ఇన్చార్జిగా బొజ్జ రోశయ్య ఉన్నారు. ఆయన కూడా పాదయాత్రలో పాల్గొన్నారు అలాగే పాదయాత్రకు స్పందించిన ఎంతోమంది రాజకీయాలకు అతీతంగా తెలుగుదేశం పార్టీ నాయకులతో చేతులు కలిపారు పలు మండలాల్లో వైసీపీకి చెందిన నాయకులు కార్యకర్తలు వందల సంఖ్యలో ఆ పార్టీని విడిచిపెట్టి తెలుగుదేశం పార్టీ లో చేరా. తెలుగుదేశం పార్టీలో చేరిన వారిలో మాజీ మండల అధ్యక్షులు ప్రస్తుత మండల అధ్యక్షులు మాజీ జెడ్పిటిసిలు సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు మాజీ ఎంపీటీసీ సభ్యులు మాజీ సర్పంచులు ఉన్నారు. తెలుగుదేశం జనసేన బిజెపి పొత్తులు కుదిరిన తర్వాత కడప జిల్లాలో బద్వేలు జమ్మలమడుగు అసెంబ్లీ స్థానాలు బిజెపికి కేటాయించారు. దీంతో తెలుగుదేశం పార్టీలో అలజడి మొదలైంది దాదాపు పది రోజుల పాటు బద్వేల్ లో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఎటువంటి ప్రచారం చేయలేదు. నాయకులు కార్యకర్తలు సైలెంట్ గా ఉండిపోయారు. ఆ తరువాత బొజ్జ రోశయ్య బిజెపిలో చేరడం వెంటనే పార్టీ అభ్యర్థిగా ఆయననే ప్రకటించడం చకచక జరిగిపోయాయి. అలాగే జమ్మలమడుగు టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డిని కడప పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా అధిష్టానం రెండు రోజుల క్రితం ప్రకటించింది. శనివారం ప్రొద్దుటూరులో జరిగిన ప్రజాగళంబహిరంగ సభలో తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భూపేష్ రెడ్డిని ప్రజలకు పరిచయం చేయడంతో పాటు బుల్లెట్ లాంటి భూపేష్ రెడ్డిని గెలిపించుకోవాలని జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాగా శనివారం రాత్రి బద్వేల్ లో జరిగిన మూడు పార్టీల ఆత్మీయ సమావేశంలో భూపేష్ రెడ్డి బొజ్జ రోశయ్య పాల్గొని ఓట్లు అభ్యర్థించారు. ఈ సమావేశానికి మూడు పార్టీల జిల్లా నాయకులు హాజరయ్యారు. సమావేశానికి భారీగానే స్పందన వచ్చింది.బద్వేల్ అసెంబ్లీ రిజర్వు అయిన తర్వాత ఇప్పటివరకు జరిగిన నాలుగు అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలవలేదు. మరోసారి తెలుగుదేశం పార్టీకి బద్వేలు అసెంబ్లీ టికెట్ ఇస్తే విజయం సాధించలేకపోతే పరువు పోతుందని పొత్తుల్లో భాగంగా అసెంబ్లీ స్థానం బిజెపికి కేటాయించిందని రాజకీయ పరిశీలకులు చెప్పలేను గాక నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఇదే చర్చ జరుగుతుంది

## బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కె బాబురావు**



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే గారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కే బాబురావు గారు ఆయన సేవలను కొనియాడారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మహాత్మ జ్యోతిరావు గారి పూలే 197వ జయంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జ్యోతిరావు పూలే గారి చిత్రపటమునకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బాబురావు గారు మాట్లాడుతు జ్యోతిరావు పూలే గారు అణచివేతకు గురైన బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి సాధికారత కోసం కృషి చేసిన మహనీయుడని, వివక్ష, పేదరికం, ఆర్థిక అసమానతలను నిర్మూలించడానికి ఎంతో కృషి చేశారని. పూలె గారు వితంతు పునర్వివాహం గురించి చైతన్యం తీసుకు వచ్చారని శూద్రులకు చదువు నేర్పించాల్సిన అవసరం ఉందని అప్పటి బ్రిటీష్ పాలకులతో పాఠశాలలు ఏర్పాటు చేయించారని కనుక సమాజంలో నిమ్న జాతులు, స్త్రీలు, కార్మికులు, కర్షకులు ఎలా దోపిడీకి గురవుతున్నారో, ఎలా అణచివేయబడుతున్నారో చూసి వారికి ప్రతిఘటన మార్గం బతకన్న, డిసిసి ప్రధాన కార్యదర్శులు కే సత్యనారాయణ గుప్త, ఎన్ చంద్రశేఖర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఈ లాజరస్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎస్ ప్రమీల ఓబిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి వెంకట రాముడు కె రవికుమార్ కాంగ్రెస్ నాయకులు పీజీ నరసింహులు యాదవ్ పసుపుల ప్రతాపరెడ్డి షేక్ మాలిక్ భాష జాన్ సదానందం డిసిసి కార్యదర్శి బి సుబ్రహ్మణ్యం మహిళా కాంగ్రెస్ సిటీ అధ్యక్షురాలు లలిత కె వెంకటలక్ష్మి హైమావతి మద్దమ్మ మొదలగు వారు పాల్గొన్నారు.

## సంక్షేమ సారధి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి

**అభివృద్ధి అందించిన వారికే మరోసారి పట్టం కట్టండి**

**వైయస్సార్సీపి క్రిస్టియన్స్ జిల్లా కార్యదర్శి పగిడిరాయి జనార్ధ**

.తుగ్గలి,సంక్షేమ సారధి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని వైఎస్సార్సీపి క్రిస్టియన్స్ జిల్లా కార్యదర్శి పగిడిరాయి జనార్ధన్ తెలియజేశారు.ఈ సందర్భంగా గురువారం రోజున ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల పాలనలలో ఎన్నికలలో ఇచ్చిన ప్రతి ఒక్క నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి చెందుతుందని ఆయన తెలియజేశారు. ప్రతి ఇంటికి సంక్షేమ పాలనందించిన గొప్ప సారథి అని ఆయన తెలియజేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కరోనా వంటి విపత్కర పరిస్థితులను ఎదుర్కొని గ్రామ సచివాలయం మరియు వాలంటీర్ల వ్యవస్థలను ఏర్పాటు చేసి ప్రజల ఇంటి వద్దకే సంక్షేమ పాలన అందించారని ఆయన కొనియాడారు.చదువుకొనే విద్యార్థుల కొరకు అమ్మ ఒడి,వసతి దీవన వంటి పథకాలను ప్రవేశపెట్టి నిరుపేద విద్యార్థులకు ఎంతో భరోసాను కల్పించారని ఆయన తెలియజేశారు. సచివాలయ మరియు వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ఎంతో మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలను కల్పించాడని ఆయన తెలియజేశారు .అదేవిధంగా వ్యవసాయం చేసుకునే రైతుల కొరకు రైతు భరోసా డబ్బులను అందించి రైతులకు అండగా నిలిచారని ఆయన తెలియజేశారు.జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా మారుమూల ప్రాంతాలకు వైద్య సేవలు అందించిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి అని, మహిళల ఆర్థిక అభివృద్ధి కొరకు వైయస్సార్ చేయూత, ఆసరా వంటి పథకాలను ప్రవేశపెట్టి మహిళలకు అండగా నిలిచారని ఆయన తెలియజేశారు.రాష్ట్రంలో నవరత్నాల పథకాల ద్వారా అందరికీ ఆర్థిక భరోసాను కల్పించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ను మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని ఆయన తెలియజేశారు.అదేవిధంగా ప్రజల కొరకు అహర్నిశలు కృషి చేస్తున్న కంగాటి శ్రీదేవి ను మరోసారి పత్తికొండ ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని పగిడిరాయి జనార్ధన్ తెలియజేశారు.అభివృద్ధి చేసిన వారికే మరోసారి పట్టం కట్టాలని ఆయన తెలియజే శారు. అదేవిధంగా ఈనెల 19న పత్తికొండ వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థిగా కంగాటి శ్రీదేవి నామినేషన్ కార్యక్ర మానికి మండల పరిధిలోని గల వైఎస్సార్సీపీ నాయ కులు, కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరై నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వై ఎస్ ఆర్సిపి క్రిస్టియన్స్ జిల్లా కార్యదర్శి పగిడిరాయ్ తెలియజేశారు.

## 80 కుటుంబాలు టీడీపీ లో చేరిక....

పాణ్యం,ఓర్వకల్లు మండలం లొద్ది పల్లె గ్రామం మాజీ సర్పంచ్ వైసీపీ నాయకులు వైసి పుల్లా రెడ్డి తో పాటు 80 కుటుంబాలు గౌరు చరిత వెంకట రెడ్డి గారి సమక్షం లో తెలుగుదేశం పార్టీ లో చేరారువీరందరిని గౌరు దంపతులు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించి, శుభాకాంక్షలు తెలిపారుపార్థిలో చేరిన భక్త ఒకేష్ రెడ్డి భాస్కర్ రెడ్డి వేణుగోపాల్ రెడ్డి సుధాకర్ రెడ్డి శ్రీనివాసులు నారాయణరెడ్డి మధు, సుబ్రమనేశ్వర్ రెడ్డి,భరత్ కుమార్ రెడ్డి,కృష్ణ,పవన్,లక్ష్మన్న ,వేణుగోపాల్,చేరారుఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్,మండల అధ్యక్షుడు గోవింద్ రెడ్డి, పార్లమెంట్ ఉపాధ్యక్షుడు మోహన్ రెడ్డి,మండల నాయకులు పాలకోలను సుధాకర్,రెడ్డి, నన్నూరు విశ్వేశ్వర్ రెడ్డి, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు బ్రాహ్మణ పల్లె నాగి రెడ్డి,కల్లూరు మండలం నాయకులు పుసులూరు ప్రభాకర్ రెడ్డి, లోద్ధిపల్లె గ్రామ నాయకులు పరమేశ్వర్ రెడ్డి, గిడ్డయ్యా,తదితరులు పాల్గొన్నారు

## ముస్లిం సోదర సోదరిమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన : దోర్నిపాటి ఇజాజ్

శిరివెళ్ళ : ) : ముస్లిం సోదర సోదరిమణులందరికి యూత్ లీడర్ దోర్నిపాటి ఇజాజ్ రంజాన్ ఈద్ – ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు. కఠోర దీక్షతో 30 రోజులు ఉపవాసాలు ఉండి నమాజులు చేస్తూ మహమ్మద్ ప్రవక్త కృపకు పాత్రులవుతారని , కుల మతాలకు అతీతంగా ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసుకుంటూ సర్వమత సౌభ్రాతత్వంతో ఉండే పండుగ నే ఈ రంజాన్ అని ఇజాజ్ పేర్కొన్నారు. రంజాన్ నమాజ్ తో పుణ్యఫలాలకు మార్గం సుగమం అవుతుందని ముస్లిం సోదరులందరూ నమాజ్ చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఇజాజ్ తెలిపారు.ఆ అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ సర్వ మనివాళిపై ఉండి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190